వరదలా వాన


రైతులను తెప్పలో తీసుకు వస్తున్న దృశ్యం

● **గోనెగండ్ల:** గంజహళ్లి గ్రామం దగ్గర హంద్రీ నదిలో 25 మంది రైతులు చిక్కుకున్నారు. వేరు వేరుగా ఉదయం హంద్రీనది సమీపంలోని తమ పంట పొలాలకు వెళ్లారు. వారితోపాటు 16 ఎద్దులు, 28 గొర్రెలు ఉన్నాయి. రైతులంతా పొలం పనులు చేసుకుంటుండగా 11 గంటల సమయంలో ఒక్కసారిగా హంద్రీలో నీటి ఉధృతి పెరిగింది. దీంతో రైతులు పరుగున కొందరు చెట్లపైకి, మరి కొందరు ఎత్తుగా ఉన్న గట్ల పైకి చేరుకున్నారు. బిక్కుబిక్కుమంటూ హాహాకారాలు చేశారు. కొందరి దగ్గర సెల్‌ఫోన్లు ఉండటంతో గ్రామస్థులకు సమాచారం చేరవేశారు. సర్పంచ్ రాముడు మండల అధికారులకు విషయం తెలియజేశారు. దీంతో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఈవోఆర్‌డీ నాగేష్, ఆర్‌ఐ సుబ్బారెడ్డి, పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి తెప్పను తెప్పించి రైతులు చిన్న దరగయ్య, పెద్ద దరగయ్య, భీమన్న, దొరస్వామి, రామలింగమ్మ, సరస్వతి, జయమ్మ, మంగమ్మ, రాకేష్, పులేంద్ర, పార్వతితోపాటు 16 ఎద్దులు, 28 గొర్రెలను సురక్షితంగా గట్టుకు చేర్చారు. దీంతో గ్రామస్థులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.


మంత్రాలయంలో గెస్టుహౌస్‌లోకి చేరిన వర్షపు నీరు

● **మంత్రాలయం:** భారీ వర్షంతో మంత్రాలయంలోని లాడ్జిలు, ఇళ్లు, పంట పొలాల్లోకి నీరు చేరి తీవ్ర నష్టం జరిగింది. 12 గ్రామాల్లో 1732 మంది రైతులకు చెందిన 1265 హెక్టార్లలో పత్తి, మిరప, వరి పంటలు నీటలో మునిగాయి. భారీ వర్షానికి తడిసి ముద్దయిన భక్తులకు అవసరమైన సౌకర్యాలు మఠం అధికారులు కల్పించారు.

- పొంగి ప్రవహించిన హంద్రీ వంక
- పలు చోట్ల స్తంభించిన రాకపోకలు
- నీట మునిగిన పంట పొలాలు
- హంద్రీలో చిక్కుకున్న గంజహళ్లి రైతులు
- సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన అధికారులు

పత్తికొండ/కర్నూలు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి):

పత్తికొండ డివిజన్‌లో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో హంద్రీ వంక పొంగి ప్రవహించింది. వందల ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగాయి. పత్తికొండ మండలం చిన్నహుల్తి ఎస్సీ కాలనీలోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. హంద్రీ వాగు ప్రవాహానికి చిన్నహుల్తి వద్ద ఆదోని - పత్తికొండ ప్రధాన రహదారిలో వాహనాల రాకపోకలు సుమారు 6 గంటలపాటు స్తంభించాయి. దీంతో బస్సులు, ఆటోలు, మోటార్‌సైకిళ్లపై వేరే ప్రాంతాలకు వెళ్తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పత్తికొండలో 94.6, మద్దికెర మండలంలో 75.2, తుగ్గలి మండలంలో 56.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. మద్దికెర మండలం బురుజుల నుంచి హోసూరు, పెద్దహుల్తి, చిన్నహుల్తి, జూటూరు సమీపంలో పంట పొలాలు నీట మునిగాయి. హంద్రీ వంక పరివాహక ప్రాంతంలో వరద నీటికి దెబ్బతిన్న పంట పొలాలను మంగళవారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పరిశీలించారు. ఆర్డీవో రామలక్ష్మి, తహసీల్దార్ వెంకటలక్ష్మిలతోపాటు వివిధ శాఖల అధికారులతో ఆయన వరద నీరు చేరిన ప్రాంతాల్లో పర్యటించారు. చిన్నహుల్తి ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు.


చిన్నహుల్తి వద్ద వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దంచికొట్టిన వానతో వాగులు వంకలు పొంగి పొర్లాయి. వందల ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగాయి. పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామానికి చెందిన 25 మంది రైతులు హంద్రీ నదిలో చిక్కుకున్నారు. అధికారులు స్పందించి తెప్ప ద్వారా వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. కౌతాళం-ఉరుకుంద మధ్యలో ఉన్న వంకను దాటుకోవడానికి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. హాలహర్విలో వీధులన్నీ జలమయం కావడంతో మహిళంతా ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు.

● హాలహర్వి: హాలహర్విలో భారీ వర్షం కురిసింది. వేదవతి ఉగ్రరూపం దాల్చింది. వాగుల సమీపంలో పొలాలన్నీ జలమయమయ్యాయి. మోదాహల్, చింతకుంట వద్ద కట్టవాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. వీధులన్నీ జలమయం కావడంతో హాలహర్వికి చెందిన మహిళంతా ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు.


పచ్చరపల్లి వద్ద వాగులో గ్రామస్థుల అవస్థలు

గాజులదిన్నెకు పోటెత్తిన వరద

పత్తికొండ, మద్దికెర, ఆస్పరి ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు హంద్రీనది ఉప్పొంగింది. గాజులదిన్నె ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ఉదయం 8 గంటల సమయంలో 20వేల క్యూసెక్కుల వరద నమోదైంది. మధ్యాహ్నం 2 గంటల సమయానికి 25-30వేల క్యూసెక్కులకు చేరింది. సాయంత్రానికి 5వేల క్యూసెక్కులకు వరద తగ్గిందని ఇంజనీర్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 373.3 మీటర్ల లెవెల్‌లో 1.65 టీఎంసీ నీటి నిల్వ చేరింది. బుధవారం ఉదయానికి 2 టీఎంసీలకు పైగా వరద నమోదవుతుందని ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు.



కౌతాళం: మండలంలో 66.4 మి.మీ. వర్షపాతం నమోదైనది. కౌతాళం-ఉరుకుంద మధ్యలో ఉన్న వంకను దాటుకోవడానికి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కర్ణాటక బస్సులు అవతల ఒడ్డుకే నిలిపి వేయడంతో ప్రయాణికులు గంటల తరబడి రోడ్డుపైనే వేచి చూడాల్సి వచ్చింది. అలాగే కౌతాళం-ఆదోనికి పోవు రోడ్డులో లక్షమ్మవ్వ క్యాంపు వద్ద వంక నీరు రావడంతో బస్సులు ఇరువైపుల నిలిచిపోయాయి. ఉప్పరహల్ గ్రామం వద్ద ఉన్న వంక కరకట్ట ఒక వైపు కొట్టుకుపోయింది. రౌడూరు వంక పొంగి పొర్లింది.

మంత్రాలయంలో అత్యధిక వర్షపాతం

కర్నూలు(అగ్రికల్చర్), : జిల్లా వ్యాప్తంగా మంగళవారం 56.1 మిల్లీమీటర్ల మేర భారీ వర్షపాతం నమోదైంది. మంత్రాలయంలో అత్యధికంగా 189.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. హాలహర్విలో 128.6, కోసిగిలో 96.2, పత్తికొండలో 94.6, క్రిష్ణగిరిలో 94.2, ఆలూరులో 98.4, మద్దికెరలో 75.2, కౌతాళంలో 66.4, ఆస్పరిలో 64.8, తుగ్గలిలో 56.2, పెద్దకడుబూరులో 55.6, చిప్పగిరిలో 52.8, ఆదోనిలో 48.2, సి.బెళగల్ మండలంలో 45.4, వెల్దుర్తిలో 44.4, గోనెగండ్లలో 44.2, హొళగుందలో 42.8, కోడుమూరులో 32, దేవనకొండలో 31.2, కల్లూరులో 30, గూడూరులో 62, కర్నూలు అర్బన్‌లో 17.2, నందవరంలో 14.6, కర్నూలు రూరల్‌లో 13.4 మిల్లీమీటర్ల మేర వర్షపాతం నమోదైంది.

● **కోసిగి:** మండల పరిధిలోని దేవరబెట్ట గ్రామానికి వెళ్లే కల్వర్టు కోతకు గురవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయురాలు గ్రామానికి వెళ్లలేక వెనుదిరగాల్సి వచ్చింది. భారీ వర్షాలు వస్తే గ్రామానికి బయట ప్రపంచంతో సంబంధాలు ఉండవని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.


కోసిగిలో నీట మునిగిన ఉల్లి పైరు

దేవనకొండ: భారీ వర్షాలకు అలారుదిన్నె వద్ద హంద్రీకి వరద పోటెత్తింది. అలారుదినె, పొట్లపాడు, కుంకనూరు, తెర్నేకల్ గ్రామాల పరివాహక ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. పత్తి, వేరుశనగ, ఉల్లి, మిరప, టమోటా, కంది పంటలు దాదాపు పన్నెండు వందల ఎకరాలలో నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా. అలారుదిన్నె హంద్రీ వంతెనను తహసీల్దార్ జయన్న పరిశీలించి వాహనదారులకు పలు సూచనలు చేశారు.


ఉధృతంగా ప్రవహిస్తున్న హంద్రీనది

మోటార్ల కోసం వెళ్లి కష్టాలు

- హంద్రీనదిలో చిక్కుకున్న ఐరన్‌బండ రైతులు
- రాత్రి 11 గంటలకు రక్షించిన రెస్క్యూ టీం


సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్న రైతులతో రెస్క్యూ టీం, పోలీసులు

గోనెగండ్ల, ఆగస్టు 20: వరద ఉధృతికి పొలాలకు చెందిన వ్యవసాయ మోటార్లను కాపాడుకునేందుకు వెళ్లిన ఏడుగురు రైతులు హంద్రీనదిలో చిక్కుకున్న సంఘటన గోనెగండ్ల మండలం ఐరన్‌బండ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఐరన్‌బండ గ్రామానికి చెందిన భీమేష్, చిన్నపెద్దయ్య, పేతురయ్య, యుగంధర్, శివ, రాముడు, గోపాల్ తమ పొలాల్లో ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లను తీసుకొచ్చేందుకు వెళ్లారు. అయితే వరద ప్రవాహం పెరగడంతో వారు సమీపంలోని ఒక బండరాయిపై ఎక్కి కుర్చున్నారు. ఈ విషయాన్ని సెల్‌ఫోన్ ద్వారా గ్రామస్థులకు తెలియజేశారు. దీంతో అధికారులు గజ ఈతగాళ్ల సాయంతో మరబోటులో వారిని తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. అయితే మరబోటు నీటిలోని జమ్ములో ఇరుక్కుపోయింది. రాత్రి 11 గంటల సమయంలో రెస్క్యూటీం రంగంలోకి దిగి ఏడుగురు రైతులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

న్యాయం కోసం..

జూనియర్ డాక్టర్ల బైక్ ర్యాలీ

కర్నూలు(హాస్పిటల్), ఆగస్టు 20: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల జూనియర్ డాక్టర్లు మంగళవారం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓల్డ్ సీఎల్‌జీ అనంతరం కలెక్టరేట్ మీదుగా కొండారెడ్డి బురుజు వరకు అనంతరం కలెక్టరేట్, సీ క్యాంపు మీదుగా నంద్యాల చెక్‌పోస్టు నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అచ్యుత్ మాట్లాడుతూ వైద్యుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కోల్‌కతా ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.




నగరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లు

డబ్బు రెట్టింపు పేరుతో బురిడీ

- రూ.19.50 లక్షలతో పరారీ
- అరెస్టు చేసిన పోలీసులు


నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

కర్నూలు, ఆగస్టు 20: రసాయనాలతో ఉన్న డబ్బును రెట్టింపు చేస్తామని నమ్మించి ఓ వ్యక్తి రూ.19.50 లక్షల నగదుతో పరారయ్యాడు. ఎట్టకేలకు పోలీసులు నిందితుడిని పట్టుకొని నగదును స్వాధీనం చేసుకున్నారు. సీఐ నాగరాజరావు మంగళవారం వివరాలు వెల్లడించారు. కర్నూలు నగరంలోని భాస్కర్ నగర్‌కు చెందిన సయ్యద్ మహ్మద్‌కు చిన్న సుబ్బరాయుడు అలియాస్ నాయుడు అనే వ్యక్తి భవన నిర్మాణ రంగం ద్వారా పరిచయమయ్యాడు. తనది నెల్లూరు అని చెప్పి తన దగ్గర కొన్ని రసాయనాలు ఉన్నాయని, వాటి ద్వారా డబ్బులు రెట్టింపు అవుతాయని నమ్మించాడు. మొదట రూ.5 వేలను రూ.10 వేలు చేసి నమ్మించాడు. ఇదే నిజమని నమ్మిన సయ్యద్ మహ్మద్ తన దగ్గర బ్యాంకులో ఉన్న రూ.19.50 లక్షల నగదును గత నెల 19వ తేదీన విత్‌డ్రా చేసి నాయుడుకు ఇచ్చాడు. అశోక్ నగర్‌లోని తన ప్రైవేటు కార్యాలయానికి తీసుకెళ్లి అక్కడ ఓ టబ్బులో నగదును ఉంచాడు. వాటిపై కొన్ని రసాయనాలు చల్లి కొద్దిసేపు మాటలు చెప్పాడు. ఆ తర్వాత నగదును సంచిలో వేసి మిషన్ తీసుకు వచ్చేందుకు వెళ్లాలని చెప్పాడు. దీంతో బాధితుడు తన కారులోనే డ్రైవర్‌తో నాయుడును పంపాడు. ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకోగానే నాయుడు టిఫిన్ చేసి వస్తానని చెప్పి అక్కడి నుంచి ఉడాయించాడు. తాను మోసపోయనని తెలుసుకున్న బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడుని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.18.20 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

బెటాలియన్ కమాండెంట్‌గా రవిశంకర్

కర్నూలు, ఆగస్టు 20: కర్నూలు ఏపీఎస్పీ రెండో బెటాలియన్ కమాండెంట్‌గా రవిశంకర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన ప్రస్తుతం కడప రెండో బెటాలియన్ కమాండెంట్‌గా పని చేస్తున్నారు. అలాగే రెండో బెటాలియన్‌లో అదనపు కమాండెంట్‌గా ఉన్న ప్రభు కుమార్‌కు పదోన్నతి కల్పించి అనంతపురం 14వ బెటాలియన్ కమాండెంట్‌గా నియమించింది.

పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి: కలెక్టర్

కర్నూలు (కలెక్టరేట్), ఆగస్టు 20: ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా లోన్ మేళాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఐఈపీసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా ఎంఎస్ఎంఈలకు సంబంధించిన లోన్ మేళాలను ఏర్పాటు చేయాలని ఎల్‌డీఎంను ఆదేశించారు. వారికి అవగాహన కల్పించే విధంగా ఎస్‌ఓపీని తయారు చేయాలని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్‌ను ఆదేశించారు. వలసలు నివారించేందుకు పశ్చిమ ప్రాంతాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

రూ.కోట్ల విలువ చేసే స్థలంలో వైసీపీ ఆఫీసు

ఎమ్మెల్యే పార్థసారథి ఆగ్రహం

ఆదోని, ఆగస్టు 20: ఆదోని పట్టణ నడిబొడ్డున ఉన్న రూ.కోట్ల విలువ చేసే స్థలాన్ని కబ్జా చేసి, వైసీపీ కార్యాలయం నిర్మించడంపై ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మండిపడ్డారు. బుధవారం ఎమ్మెల్యే పార్థసారథి కార్యాయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నగరంలోని విలువైన స్థలాన్ని కబ్జా చేసి వైసీపీ కార్యాలయం నిర్మించుకున్నారని, దాన్ని పేకాట క్లబ్‌గా మార్చేశారని ఆరోపించారు. అంతేగాక ఈ కార్యాలయాన్ని భూదందాలు, సెటిల్మెంట్లు, కబ్జాలుకు స్థావరంగా మార్చుకున్నారని ఆరోపించారు. వైసీపీ కార్యాలయం నిర్మించిన స్థలం 1950లో బళ్లారి కలెక్టర్ ఆఫీసులో పనిచేస్తున్న ఎం బాబన్న అనే వ్యక్తిదని, శ్రీకృష్ణదేవరాయ సొసైటీ ద్వారా ఎస్‌కేడీ కాలనీ మొదటి రోడ్డులో కొనుగోలు చేసినట్లు ఆధారాలు ఉన్నాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తన అనుచరుడు ఎర్రిస్వామి ఎన్‌జీవోస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి అనే వ్యక్తి ద్వారా ఈ స్థలాన్ని 99 ఏళ్లకు లీజుకు తీసుకున్నాడన్నారు. లీజుకు ఇవ్వడానికి రమేష్ రెడ్డి ఎవరని ఎమ్మెల్యే ప్రశ్నించారు. నకిలీ డాక్యుమెంట్‌లు సృష్టించి లీజు పేరుతో విలువైన స్థలాన్ని వైసీపీ నాయకులు కబ్జా చేశారన్నారు. ఈ సమావేశంలో దేశాయి చంద్రన్న, న్యాయవాది శ్రీరాములు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి

వైభవంగా పూర్వారాధన

- మూలరాములకు బంగారు నాణేలతో అభిషేకం
- స్వర్ణ పల్లకిపై విహరించిన రాఘవరాయలు
- సింహ వాహనంపై దర్శనమిచ్చిన ప్రహ్లాదరాయలు
- కొనసాగుతున్న రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు



బృందావనానికి పూజలు చేస్తున్న పీఠాధిపతి



శ్రీరాముడి విగ్రహం ఆవిష్కరిస్తున్న పీఠాధిపతి, శ్రీమఠం అధికారులు



ప్రకాశానంత స్వామీజీకి అవార్డును అందజేస్తున్న పీఠాధిపతి



సంగీత కచేరి నిర్వహిస్తున్న యూఎస్‌ఏకి చెందిన రిత్విక్



మూలరాములకు పూజలు చేస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, ఆగస్టు 20: జయహో గురు రాఘవేంద్రా.. విజయహో అంటూ దేశ నలుమూలల నుంచి అశేష భక్తజనవాహిని తరలివచ్చి మంత్రాలయంలో తరించారు. రాఘవేంద్రస్వామి 353వ ఆరాధనోత్సవాల్లో ముఖ్యమైన పూర్వారాధన మహోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాఘవేంద్రస్వామికి విశేష పూజలు చేసి బృందావనాన్ని ప్రహ్లాదరాయల రూపంలో అలంకరణ చేసిన దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. బంగారు పల్లకిపై రాఘవేంద్రులను ఊరేగింపు నిర్వహించారు. తమిళనాడులోని శ్రీరంగంలోని రంగనాథస్వామి దేవస్థానం నుంచి ప్రధాన అర్చకులు అధికారికంగా స్వామివారికి పట్టువస్త్రాలు బృందావనానికి సమర్పించారు. సింహ వాహనుడైన ప్రహ్లాదరాయలు చెక్క, వెండి, నవరత్నాల రథాలపై అధిష్టించగా.. పీఠాధిపతి మహామంగళహారతులు ఇవ్వగా రథాలు ముందుకు సాగాయి. భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో మంత్రాలయం మఠం ప్రాంగణం, మధ్వమార్గ్ కారిడార్ ప్రధాన రహదారులు భక్తులతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో విద్వాన్ రాజా ఎస్. గిరిరాజాచార్, సుజీంద్రాచార్, గౌతమాచార్, ఆనంద తీర్థాచార్, ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, శ్రీనివాస్ ఖస్గే, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, శ్రీపతిఆచార్, పూజారి వ్యాస రాజాచార్, సూపరింటెండెంట్ రవి కులకర్ణి, స్కెచ్ రాఘవేంద్ర, విజయేంద్రాచార్, జయతీర్థాచార్, ఈఈ సురేష్ కోనాపూర్, ఏఈ బద్రినాథ్, ద్వారపాలక అనంత స్వామి, ప్రకాష్ ఆచార్, డీఎం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



సింహ వాహనంపై ప్రహ్లాదరాయల దర్శనం

ఆకట్టుకున్న దాసవాణి సాహిత్యం : పూర్వారాధనలో భాగంగా యాగశాలలో యూఎస్ఏ చెందిన ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత విద్వాన్ రిత్విక్, సూర్య ఉపాధ్యాయులచే నిర్వహించిన దాసవాణి సాహిత్యం భక్తులకు ఆకట్టుకుంది. మైసూరు చెందిన అంబ్రూని గురుకుల్‌కు చెందిన చిన్నారులచే పాటలు అలరించాయి.

రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి-2024 అవార్డుల ప్రదానం

మంత్రాలయం, ఆగస్టు 20: మంత్రాలయం రాఘవేంద్రస్వామి 353వ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి యోగీంద్ర కళామండపంలో రాఘవేంద్రస్వామి అనుగ్రహ ప్రశస్తి-2024 అవార్డులను పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ప్రదానం చేశారు. బెంగుళూరుకు చెందిన బీజీఎస్, ఎస్‌జేబిట్ గ్రూప్స్ ఆఫ్ ఇండస్ట్రీస్, హాస్పిటల్స్ అధినేత ప్రకాశానంద స్వామీజీ, బెంగుళూరుకు చెందిన రఘుపతి ఉపాధ్యాయ, వారణాసికి చెందిన ప్రొఫెసర్ వ్రజ భూషణ్‌లకు రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగా రూ.లక్ష నగదు, వెండి ప్లేటు, గిన్నె, బంగారు చైన్, రాఘవేంద్రస్వామి మెమెంటో, శేషవస్త్రం, ఫలపుష్ప మంత్రాక్షింతలు, పరిమళ ప్రసాదం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ పంచముఖి, ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషి, ఈఈ సురేష్ కోనాపూర్, ఏఈ బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ఉత్సవాలు: రాఘవేంద్రస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యారాధన ఉత్సవం జరగనుంది. ఈ సందర్భంగా టీటీడీ నుంచి అధికారికంగా పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. సాయంత్రం ప్రహ్లాదరాయలు గజవాహనంపై దర్శనమిస్తారు.

హంద్రీలో ఇసుక దిబ్బల పరిశీలన

- విచారణ చేసిన మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్

గోనెగండ్ల, ఆగస్టు 20: గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామ పరిధిలోని హంద్రీ నదిలో (గాజులదిన్నె ప్రాజెక్టు మునక భూమి)ని ఇసుక దిబ్బలను మంగళవారం మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ ఆయన సిబ్బంది, స్థానిక రెవెన్యూ ఉద్యోగులు పరిశీలించారు. హంద్రీ నదిలోని ఇసుకను ప్రభుత్వ అనుమతి లేకుండా అధికార పార్టీ నాయకులు అక్రమంగా తరలిస్తున్నారని గంజహళ్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గంజల్లయ్య, కొంతమంది గ్రామస్థులు సోమవారం కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఉన్నతాధికారులు స్పందించి మంగళవారం విచారణ చేసి నివేదిక ఇవ్వాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు. మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ తన సిబ్బందితో గంజహళ్లి గ్రామ హంద్రీ నదిని పరిశీలించారు. నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని రాజశేఖర్ తెలిపారు.

ఆసుపత్రిలో మౌలిక వసతులు సమకూరుస్తాం

నంద్యాల (నూనెపల్లె), ఆగస్టు 20: నంద్యాలలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మౌలిక వసతులను సమకూరుస్తామని కలెక్టర్ రాజకుమారి అన్నారు. మంగళవారం ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ కమిటీతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకుకు అవసరమైన రెఫ్రిజిరేటర్ సెంట్రీ ఫ్యూజ్, డిస్టిల్ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. వైద్యశాలలో అవసరమైన పరికరాలను అందజేసి రోగులకు మెరుగైన వైద్య సేవలందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వరప్రసాద రావు, హెచ్‌వోడీలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గోడ కూలి మహిళ మృతి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



మృతి చెందిన మద్దమ్మ

వెలుగోడు, ఆగస్టు 20: వెలుగోడు పట్టణంలో గోడ కూలి ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వెలుగోడు పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో హనుమన్న, మద్దమ్మలు తమ ఇద్దరు కుమారులు, కోడళ్లతో నివాసం ఉంటున్నారు. వారు రాఖీ వేడుకలను జరుపుకుని రాత్రి ఇంటి ముందు రేకుల షెడ్డులో నిద్రించారు. గోడ కూలడంతో షెడ్డులో నిద్రిస్తున్న మద్దమ్మ(50) అక్కడికక్కడే మృతి చెందింది. హనుమన్న, రామాంజనేయులుకు తీవ్ర గాయాలయ్యాయి. మరో కుమారుడు గిడ్డయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. రాఖీ పండుగ ఉండటంతో పెద్ద కోడలు అంజనమ్మ, ఆమె పిల్లలు జనార్దన్, రూప పుట్టింటికి వెళ్లడంతో ప్రమాదం నుంచి బయట పడ్డారు. చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడ్డ రామాంజనేయులు, హనుమన్నలను వెలుగోడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు. అలాగే వెలుగోడు పట్టణంలోని కొమ్ముపాలెంకు చెందిన పొదిలి ఎస్తేరమ్మ ఇంటి గోడ కూలింది. ఇంట్లోని వస్తువులు మట్టి కింద కూరుకుపోయాయి.

మరణంలోనూ వీడని బంధం

భర్త మృతి జీర్ణించుకోలేక భార్య మృతి



చిన్న తిరుపాల్, అక్కమ్మ (ఫైల్)

బండిఆత్మకూరు, ఆగస్టు 20 : ఒకరి తరువాత ఒకరు కొన్ని గంటల వ్యవధిలోనే భార్యాభర్తలు ప్రాణాలు వదిలిన హృదయ విదారక ఘటన బండిఆత్మకూరు మండలంలోని వెంగళరెడ్డిపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన దూదేకుల చిన్న తిరుపాల్(68) మంగళవారం ఉదయం 9 గంటలకు మృతి చెందాడు. అంత్యక్రియలు నిర్వహించేందుకు అతని మృతదేహాన్ని బంధువులు శ్మశానానికి తరలిస్తూ గ్రామం దాటక ముందే భార్య అక్కమ్మ(65) ప్రాణాలు వదిలారు. భర్త మృతిని జీర్ణించుకోలేక అక్కమ్మ ఉదయం నుంచి రోదించింది. ఈ క్రమంలో భర్త మృతదేహాన్ని తీసుకెళ్తుండగా భార్య కుప్పకూలి మృతి చెందింది. దీంతో వెంగళరెడ్డిపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు భార్యాభర్తల మృతదేహాలను శ్మశానానికి తరలించి ఒకరి పక్కన ఒకరికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కూలీ పని చేసుకుని జీవనం సాగిస్తున్న చిన్న తిరుపాల్, అక్కమ్మ దంపతులకు ఐదుగురు కొడుకులు ఉన్నారు.

బొలేరో బోల్తా.. రైతు మృతి

దేవనకొండ, ఆగస్టు 20 : కూరగాయలు తరలిస్తున్న బొలేరో వాహనం టైరు పగిలి అదుపు తప్పడంతో ప్రమాదానికి గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కర్నూలు-బళ్లారి రహదారిపై గద్దెరాళ్ల బస్‌స్టేజీ సమీపంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకొంది. పత్తికొండ మండలం జూటూరుకి చెందిన ఐదుగురు రైతులు తాము పండించిన కూరగాయలను కర్నూలు మార్కెట్‌కు తరలిస్తుండగా వాహనం వెనకాల టైరు పగిలిపోయింది. ప్రమాదంలో మధు, రాజు, లక్ష్మీనారాయణ తీవ్రంగా గాయపడ్డారు. వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో కోడుమూరుకు తరలిస్తుండగా తీవ్రంగా గాయపడిన రైతు మధు(42) మృతి చెందాడు.

వ్యక్తి ఆత్మహత్య

నంద్యాల (నూనెపల్లె), ఆగస్టు 20: నంద్యాలలోని నూనెపల్లె రైల్వే ఓవర్ బ్రిడ్జి పైనుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మంగళవారం జరిగింది. బండి ఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామానికి చెందిన చంద్రబాబు (29) కుటుంబ కలహాలతో మంగళవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. బ్రిడ్జి పై నుంచి దూకి రైల్వే ట్రాక్‌పై పడిపోవడంతో తీవ్రంగా గాయపడిన చంద్రబాబును స్థానికులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య సేవలకు కర్నూలుకు తరలించగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైతు కష్టం దొంగలపాలు

బైక్ నుంచి రూ.2 లక్షలు తస్కరించిన వైనం



రామాంజనేయులు

ఎమ్మిగనూరు, ఆగస్టు 20: ఓ రైతు కష్టం దొంగలపాలైంది. బైక్‌లో ఉంచిన రూ. 2లక్షలు చోరీకి గురైన ఘటన ఎమ్మిగనూరు పట్టణంలో చోటుచేసుకుంది. ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె గ్రామానికి చెందిన రైతు రామాంజనేయులు తన కున్న పొలంతోపాటు మరి కొంత పొలాన్ని కౌలుకు తీసు కొని పత్తి, మిరప పంటలు సాగు చేస్తున్నాడు. గత ఏడాది పండించిన మిరప పంటకు సరైన ధర లేకపోవటంతో కర్ణాటకలోని బ్యాడిగి మార్కెట్ దగ్గర ఏసీ గోడౌన్‌లో నిలువ చేశాడు. రెండు వారాల క్రితం ఏసీ గోడౌన్‌లో నిలువ చేసిన మిరపను విక్రయించాడు. దీంతో రూ.2 లక్షల 40వేలు వచ్చాయి. వ్యాపారులు రూ.40 వేలు చేతికిచ్చి మిగతా రూ.2 లక్షలు రైతు రామాంజనేయులు బ్యాంకు ఖాతాలో జమ చేశారు. ఈ మొత్తాన్ని రైతు రామాంజనేయులు సోమవారం డ్రా చేసుకునేందుకు ఎమ్మిగనూరుకు వచ్చాడు. స్థానిక గాంధీనగర్‌లో ఉన్న కార్పొరేషన్ బ్యాంకులో డబ్బును డ్రా చేసుకుని డబ్బును తన మోటార్‌సైకిల్ ట్యాంకు కవర్‌లో పెట్టుకున్నాడు. పక్కనే ఉన్న బేకరి దగ్గరకు వచ్చి బైక్ నిలిపి బ్రెడ్ తీసుకోవాలని అటు వైపు తిరిగాడు. బ్రెడ్ లేదని దుకాణం నిర్వాహకులు చెప్పడంతో తిరిగి బైక్ దగ్గరకు వచ్చాడు. అప్పటికే దొంగలు ట్యాంకు కవర్‌లో ఉన్న రూ. రెండు లక్షల నగదును దొచుకెళ్లారు. దీంతో పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

భార్యే చంపేసింది..?

- ఆస్తి కోసమే గొంతు కోసిన వైనం
- కొలిక్కి వచ్చిన సారా వ్యాపారి హత్య కేసు

ఆదోని రూరల్, ఆగస్టు 20 : మద్యం మత్తులో ఉన్న భర్త గొంతు కోసి భార్య హతమార్చింది. పైగా తన భర్తను ఎవరో చంపేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల విచారణలో అసలు విషయం బైటపడింది. ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామానికి చెందిన ఉప్పరి శేకన్న(50) హత్య చుట్టూ ఉన్న వివాదాన్ని పోలీసులు ఛేదించారు. శేకన్నకు జయమ్మ, గంగమ్మ ఇద్దరు భార్యలు. ఇతనికి మూడెకరాల పొలం, ఒక ఇల్లు ఉన్నాయి. శేకన్న అక్రమ సారా, కర్ణాటక మద్యం వ్యాపారం చేస్తు న్నాడు. ఇప్పటికే ఆయన గ్రామంలో ఉండే ఇంటికి తాకట్టు పెట్టాడు. రెండో భార్య ప్రవర్తనపై అనుమానంతో ఆమెను వేధిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మొదటి భార్య జయమ్మ ఆదివారం రాత్రి మద్యం మత్తులో ఉన్న శేకన్నతో మూడెకరాల పొలంలో రెండెకరాల పొలాన్ని తనకు రాసి ఇవ్వాలని కోరింది. తన పేరుపై ఉన్న ఇంటిని ఎందుకు తాకట్టు పెట్టావని గొడవకు దిగింది. ఇప్పటికే రెండో భార్య గంగమ్మతో వివాదంతో సతమతమవుతున్న శేకన్న మొదటి భార్య ఆస్తి కావాలని వేధించడంతో తట్టుకోలేక జయమ్మను కొట్టాడు. దీంతో మద్యం మత్తులో ఉన్న భర్త గొంతును కొడవలితో జయమ్మ కోసి హత్య చేసింది. ఆ తర్వాత భర్తను ఎవరో చెప్పారంటూ చుట్టు పక్కల వారికి తెలిపింది. డీఎస్పీ సోమన్న, సీఐ నల్లన్న, ఎస్.ఐలు నాగేంద్ర, శ్రీనివాసులు, రామాంజనేయులు ఘటన స్థలానికి చేరుకొని అనేక కోణాల్లో విచారణ చేపట్టగా, మొదటి భార్య జయమ్మ నిందితురాలని తేలింది. ఆమెను అదుపులో తీసుకున్నారు. హత్య ప్రదేశంలో లభ్యమైన గాజులను, హత్య చేయడానికి ఉపయోగించిన కొడవలిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం జయమ్మను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సమాచారం.

KURNOOL URBAN DEVELOPMENT AUTHORITY (K.U.D.A), KURNOOL.

హెచ్చరిక / పబ్లిక్ నోటీసు

నంద్యాల జిల్లా పరిధిలోని ప్రజలకు తెలియజేయడము ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరచిన స్థలము/ప్లాట్లు ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారముగా లేఅవుట్లు వేసియున్నారు.

క్ర. సం.	అనధికార లేఅవుట్ పేరు / లేఅవుట్ యజమాని/ డెవలపర్ పేరు	విస్తీర్ణము (ఎకరాలు)	సర్వే నెంబరు	గ్రామము	మండలం
1	ఇలియాస్	1.50	470	అయ్యలూరు	నంద్యాల
2	చిట్టెపురాజశేఖరరెడ్డి	1.28	245/2C	చాబోలు	నంద్యాల
3	బొగ్గిటిమార్క్	2.53	246/3A	చాబోలు	నంద్యాల
4	రంగప్పగారి నరసమ్మ/మదర్సా	2.50	29	చాబోలు	నంద్యాల
5	నందా వెంకటేశ్వర్లు	1.00	992, 993/A	కానాల	నంద్యాల
6	నందా వెంకటేశ్వర్లు	3.00	1143	కానాల	నంద్యాల
7	శ్రీ మురళీకృష్ణారెడ్డి వెంకటరామిరెడ్డి	5.00	414	ఆళ్లగడ్డ మునిసిపాలిటి	ఆళ్లగడ్డ
8	శ్రీ డి నాగయ్య హుస్సేన్‌రా	2.00	329	ఆళ్లగడ్డ మునిసిపాలిటి	ఆళ్లగడ్డ
9	శ్రీ యస్ మహబూబ్ బాషా న్యూ రాయల్ టౌన్షిప్	12.00	72(P)	ఆళ్లగడ్డ మునిసిపాలిటి	ఆళ్లగడ్డ
10	శ్రీయస్ శ్రీనివాసరెడ్డి అయ్యన్నరెడ్డి	5.00	94(P)	ఆళ్లగడ్డ మునిసిపాలిటి	ఆళ్లగడ్డ
11	శ్రీ వెంకటరమణ	16.00	686 TO 691, 714 TO 720, 726 TO 730,	ఆళ్లగడ్డ మునిసిపాలిటి	ఆళ్లగడ్డ
12	శ్రీ దేవగుడి చిన్నరెహమాన్ డి ఇమాంహుస్సేన్	2.00	661/B,751, 752/A1A	ఆళ్లగడ్డ మునిసిపాలిటి	ఆళ్లగడ్డ
13	కాకనూరు అబ్దుల్ ఖాదిర్ మరియు ఇతరులు	5.33	31/2,45/B, 49,50	వెలుగోడు	వెలుగోడు
14	టి రవికుమార్	2.5	683	80 బన్నూర్	జూపాడుబంగ్లా
15	మేదిరిగుడికంటి సోమనాథ్	3.6	1-2A	తంగెడంచ	జూపాడుబంగ్లా
16	ఇ మనోహర్‌రెడ్డి, ఇ శివనాగిరెడ్డి	2.0	326-1A2	ప్యాపిలి	ప్యాపిలి
18	బి రవీంద్రారెడ్డి & బి ప్రకాష్‌రెడ్డి	2.76	326-1A1	ప్యాపిలి	ప్యాపిలి
19	అరుణజ్యోతి కుమ్మరి కేషన్న	1.0	330-1	ప్యాపిలి	ప్యాపిలి
20	రఘునాథరెడ్డి	1.16	266/1, 2,3,4	కలచట్ల	ప్యాపిలి
21	ఎంద రామాంజనేయులు	2.48	243/A2, 244/2	కలచట్ల	ప్యాపిలి
22	శేషపని భాష్కర్‌రెడ్డి	1.18	244-1	కలచట్ల	ప్యాపిలి
23	బత్తుల సాకేత్‌రెడ్డి	5.0	185	కలచట్ల	ప్యాపిలి
24	జి రాముడు	3.27	114-CC2	జగదుర్తి	డోన్
25	జి.శ్రీనివాసులు	2.78	124-B1	జగదుర్తి	డోన్
26	బి.మనోహర్ & డి మహబూబ్ బాష	3.32	30-1	జగదుర్తి	డోన్
27	ఎస్.రజనీకాంత్ & యం.రాజు	4.2	165-6A1, A2, A3, A4	జగదుర్తి	డోన్
28	డి.శ్రీనివాసులు	3.0	167-A1, 168-1	జగదుర్తి	డోన్
29	ఈ.వెంకటేష్‌గౌడ్ & ఈ.రాముడు	1.0	114-D1	జగదుర్తి	డోన్
30	జి.జయరాముడు	1.58	123-B2B2	జగదుర్తి	డోన్
31	బి.బాలహుస్సేన్	2.12	133-B3	జగదుర్తి	డోన్
32	జి.క్రిష్ణన్న జి.లక్ష్మీదేవి జి.వెంకటరమణ	3.47	25-A1B1	జగదుర్తి	డోన్
33	గద్దం సురేష్, జి.స్వాములు	1.54	231-A&B	ఉడుములపాడు	డోన్
34	ఎం.శ్రీదేవి	9.0	304	కదుమూరు	మిడుతూరు
35	గద్దె నాగన్న	2.06	183/2F , 184/2	పసురపాడు	గోస్పాడు
36	యూనుస్	1.81	10/2	కృష్ణాపురం	ఆత్మకూరు
37	బి.రంగనాయకులు (విశాల్)	3.18	220-1	కరివేన	ఆత్మకూరు
38	రమణయ్య	1.5	331-2	కరివేన	ఆత్మకూరు
39	ఎ సలాం	1.5	83/B, 83/C	కరివేన	ఆత్మకూరు
40	ఎ సలాం	2	268	కరివేన	ఆత్మకూరు
41	సదుల విశ్వనాదరెడ్డి	4.02	47	బనగానపల్లె	బనగానపల్లె
42	నక్కా విజయుడు	1	17	బనగానపల్లె	బనగానపల్లె
43	కప్పేట్రు సుబ్బారెడ్డి	2	19	బనగానపల్లె	బనగానపల్లె
44	బొల్లవరం రామచంద్రారెడ్డి	2.3	18	బనగానపల్లె	బనగానపల్లె
45	బీ.జయచంద్రారెడ్డి	3.56	20.5	బనగానపల్లె	బనగానపల్లె
46	అప్తాబ్ హమీద్	2.5	153/2B	బనగానపల్లె	బనగానపల్లె
47	శ్రీనివాసరెడ్డి	9.4	69	బనగానపల్లె	బనగానపల్లె
48	కోల్లఫారం సుబ్బయ్య	2.9	148	ఎనకండ్ల	బనగానపల్లె
49	నూకల వెంకటసుబ్బయ్య	3.31	143/3, 143/1C	ఎనకండ్ల	బనగానపల్లె
50	ఇస్మాయిల్ ఖాన్	1	42/1	మిట్టపల్లి	బనగానపల్లె
51	వై.సుబ్బారాయుడు	4	68	మిట్టపల్లి	బనగానపల్లె
52	ఖాసీం బాబు	1.5	76	మిట్టపల్లి	బనగానపల్లె
53	ఇస్మాయిల్ ఖాన్	1	73	మిట్టపల్లి	బనగానపల్లె
54	నూకల వెంకటసుబ్బయ్య	4.33	181/2, 181/3	ఎనకండ్ల	బనగానపల్లె
55	జి.వేణుగోపాల్	2.81	159P, 160P	బానుముక్కల	బనగానపల్లె
56	చిందుకూరు పద్మావతి వేములపాడు సుబ్రమణ్యం	3.25	327P	భానుముక్కల	బనగానపల్లె
57	నూకల విశాలాక్షి	1.3	72/3	యెర్రగుడి	బనగానపల్లె
58	కారణం అబ్దుల్ రజాక్	2.35	89P, 88P	మిట్టపల్లి	బనగానపల్లె
59	జి.వేణుగోపాల్, జి.మోహన్, జి.సుబ్బారాయుడు	2.51	126P	ఎనకండ్ల	బనగానపల్లె
60	పీ నైజుద్దీన్, మహబూబ్ బాష	1.44	192/2A	బనగానపల్లె	బనగానపల్లె
61	ఏరుపాల్ రెడ్డి సురేష్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీకామేశ్వరి	5.38	122/1	బనగానపల్లె	బనగానపల్లె
62	కాశీంబాబు, తమ్మరాజు	1.23	148/3A	బనగానపల్లె	బనగానపల్లె
63	నూకల వెంకటసుబ్బయ్య	1.77	198/1	బనగానపల్లె	బనగానపల్లె
64	ఎస్.సుబ్బయ్య విజయవర్ధన్‌రెడ్డి	5.65	106	మిట్టపల్లి	బనగానపల్లె
65	కమ్మిటి బాలరోషిరెడ్డి, రాజేశ్వరమ్మ	1.26	69/2E	మిట్టపల్లి	బనగానపల్లె
66	చిత్రపురెడ్డి మల్లికార్జునరెడ్డి	5.77	58/2A	బనగానపల్లె	బనగానపల్లె
67	నంద్యాల చిన్నా	3.8	250	బనగానపల్లె	బనగానపల్లె
68	పెద్దరాజుపాలెం భూసి	2.37	248	భానుముక్కల	బనగానపల్లె
69	సయ్యద్ మహమ్మద్ బాష ఈసారి ఎల్లయ్య	2.98	328/3B	మిట్టపల్లి	బనగానపల్లె
70	షేక్ షబ్బార్ హుస్సేన్	6.02	321, 321/4	భానుముక్కల	బనగానపల్లె
71	అబ్దుల్ షకూర్, వై సుబ్బారెడ్డి	6.55	129	భానుముక్కల	బనగానపల్లె
72	నాగళ్ల సులోచనదేవి	4	250P, 251P	భానుముక్కల	బనగానపల్లె
73	ప్రభాకర్‌రెడ్డి	3.54	104P	మిట్టపల్లి	బనగానపల్లె
74	ఎస్.సాంబశివారెడ్డి, వై బచ్చిరెడ్డి	2	105P	మిట్టపల్లి	బనగానపల్లె
75	ఎం శంకర్‌రెడ్డి	2	71(P)	మిట్టపల్లి	బనగానపల్లె
76	నూకల వెంకటసుబ్బయ్య	8	207(P)	బనగానపల్లె	బనగానపల్లె
77	NA	3.2	165P, 168P	భానుముక్కల	బనగానపల్లె
78	NA	2.86	177(p)	భానుముక్కల	బనగానపల్లె
79	రమేష్	2.2	46(p), 91(p)	ఏళ్లూరుకొత్తపేట	బనగానపల్లె
80	NA	1.55	323P	బానుముక్కల	బనగానపల్లె
81	NA	6.21	244P	బానుముక్కల	బనగానపల్లె
82	చింతానాగిరెడ్డి	0.8	435/2	ఆర్.ఎస్.రంగాపురం	బేతంచెర్ల
83	ఆర్.జూలకంటి రెడ్డి	0.6	496/2	ఆర్.ఎస్.రంగాపురం	బేతంచెర్ల
84	సయ్యద్‌మహ్మద్‌గౌస్	1	434/3	ఆర్.ఎస్.రంగాపురం	బేతంచెర్ల
85	దివాకర్‌రెడ్డి	0.98	484/3	ఆర్.ఎస్.రంగాపురం	బేతంచెర్ల
86	వి.వెంకటమోహన్‌బాబు	3.84	460/1, 460/2	ఆర్.ఎస్.రంగాపురం	బేతంచెర్ల
87	దూదేకుల దస్తగిరి	2.51	476-A2, 477-2 478/2, 478/1	ఆర్.ఎస్.రంగాపురం	బేతంచెర్ల
88	బి.మధు	0.68	851/1	ఆర్.ఎస్.రంగాపురం	బేతంచెర్ల
89	కె. రామలింగేశ్వర రెడ్డి	1.8	499/2A, 499/3A 524/1, 525/1A 434/2D	ఆర్.ఎస్.రంగాపురం	బేతంచెర్ల
90	డి.వెంకటేశ్వర్లు	0.32	271/1C	ఆర్.ఎస్.రంగాపురం	బేతంచెర్ల
91	బుగ్గన అనసూయమ్మ	1	451,452, 487/2, 488,490	బేతంచెర్ల	బేతంచెర్ల
92	పింజరి భాష	0.5	502	బేతంచెర్ల	బేతంచెర్ల
93	నందవరం వెంకటేశ్వర్లు మంగళి వెంకట రమణ	1.5	485	బేతంచెర్ల	బేతంచెర్ల
94	బి.వి. సుబ్బరాయుడు	2.2	486	బేతంచెర్ల	బేతంచెర్ల
95	శీలం రాజేష్	2.9	183	బేతంచెర్ల	బేతంచెర్ల
96	మొల్ల రబ్బాని, మొల్ల జాకీర్	7.85	15A1, 15A2	బొల్లవరం	నందికొట్కూరు
97	హుస్సేన్ సహెబ్	4.0	11/3	బొల్లవరం	నందికొట్కూరు
98	జానకి రాజశేఖరప్ప	1.47	246/1, 117/1	బొల్లవరం	నందికొట్కూరు
99	ఎం.ఎస్ నూర్ బాషా	0.5	352, 358	కౌలురు	పాణ్యం
100	కె.వెంకటసుబ్బయ్య మల్లికార్జునరెడ్డి	1.4	122	కౌలురు	పాణ్యం
101	ఎన్.రమణారెడ్డి	4.98	129, 130	కొనిదేడు	పాణ్యం
102	జి.హుస్సేన్ బాషా	2.44	216	పాణ్యం	పాణ్యం

కావున పైన తెలియపరచిన లేఅవుట్ల నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధము మరియు ఈ ప్లాట్లకు అమ్మకము, కొనుగోలుకు వీలులేకుండా రిజిస్ట్రేషన్లు జరగకుండా నిషేధించబడతాయి మరియు ఎటువంటి భవననిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు. మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజి సదుపాయాలు కల్పించబడవు. దీనిని గమనించవలసినదిగా విజ్ఞప్తి.

గమనిక : అనధికారముగా లేఅవుట్ వేసి మరియు అమ్మకాలు చేయుచున్న స్థల యజమానులు లేదా డెవలపర్లపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

సం/- ఉపాధ్యక్షులు, కుడా, కర్నూలు.

బదిలీల గడువు 24 వరకే..

కర్నూలు(న్యూసిటీ), ఆగస్టు 20: జిల్లా పరిషత్ పరిధిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు ఈ నెల 24 వరకు బదిలీలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవాలని జడ్పీ సీఈఓ జి.నాసరరెడ్డి మంగళవారం ఒక ప్రకనటనలో తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఇటీవల బదిలీలకు సంబంధించి జీఓ నెంబరు 75 జారీ చేసిందని, ఇందులో భాగంగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న అధికారులు, ఉద్యోగులు బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 24 లోపల దరఖాస్తు చేసుకోవాలని సీఈఓ కోరారు.

30 మంది వార్డు కార్యదర్శులకు మెమోలు

కర్నూలు(న్యూసిటీ), ఆగస్టు 20: నగర పాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న 30 మంది వార్డు కార్యదర్శులు, అమ్యూనిటీస్ సెక్రటీరీలకు మెమోలు జారీ చేస్తూ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నగర పాలక పరిధిలో ఇంటింటికీ కొళాయి సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహించిన కార్యదర్శులకు మెమోలు జారీ చేశారు.

సెంట్రల్ మిలాద్ కమిటీ పోస్టర్ ఆవిష్కరణ

కర్నూలు(కల్చరల్), ఆగస్టు 20: కర్నూలులోని సెంట్రల్ మిలదాద్ కమిటీ ప్రారంభించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ షఫీ పాషా ఖాద్రీ తెలిపారు. మంగళవారం సిల్వర్ జూబ్లీ వేడుకల పోస్టర్లను కమిటీ ఇతర ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ఈ ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.

ఎమ్మిగనూరు పురపాలక సంఘం

హెచ్చరిక

ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు తెలియజేయడం ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరచిన స్థలము/ ప్లాట్లు ఎటువంటి అనుమతులు లేకుండా ఎమ్మిగనూరు పురపాలక సంఘం పరిధిలో అనధికారముగా లే-అవుట్లు వేసియున్నారు.

క్ర. సం.	అనధికార లేఔట్ పేరు/	విస్తీర్ణము (ఎకరాలు)	సర్వే నెంబరు	గ్రామము	మండలం
1	ఫిల్టర్ బెడ్	2.48	272	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
2	కలుగోట్ల రోడ్డు	0.19	103B1E	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
3	శిల్ప హాస్పిటల్	1.51	259	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
4	-	9.28	602	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
5	జవేద్, అంజనేయులు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు ఎదురుగా, మంత్రాలయము రోడ్డు	0.5	413B	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
6	UK రాజశేఖర్	0.55	394-a2B, 395-a2A	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
7	K.అబ్దుల్ రహిమాన్	1.15	123/A	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
8	చిన్న ఈరమ్మ & అన్వర్	1.9	168/A	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
9	V సరోజమ్మ	2	169/B	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
10	శ్రీధర్ రెడ్డి	2	122	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
11	రహీమ్ సేటు	6	169,172, 173,174,175	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
12	వాసు బాబు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు	3	493,494	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
13	ఉప్పర కాలనీ ప్రక్కన	3.33	532	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
14	ఉప్పర కాలనీ వెనుక	3	533	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
15	-	1	103	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
16	-	4.53	178	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
17	-	1	179	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
18	-	3.7	168	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
19	-	0.96	176	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
20	-	1.36	172	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
21	-	1.16	173	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
22	-	0.31	174	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
23	-	0.27	175	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
24	-	3.72	157	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
25	-	1.91	177	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
26	-	5	115	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
27	-	2	119	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
28	-	5.34	117	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
29	-	5.8	118	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
30	-	4.63	182	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
31	-	1.5	116	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
32	-	1	125	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు

కావున పైన తెలియపరచిన లే-అవుట్ల నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధము మరియు ఈ ప్లాట్లకు అమ్మకము, కొనుగోలుకు వీలులేకుండా రిజిస్ట్రేషన్లు జరగకుండా నిషేదించబడతాయి మరియు ఎటువంటి భవననిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు. మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజి సదుపాయాలు కల్పించబడవు. దీనిని గమనించవలసినదిగా విజ్ఞప్తి.

గమనిక : అనధికారముగా లే-అవుట్ వేసి మరియు అమ్మకాలు చేయుచున్న స్థల యజమానులు లేదా డెవలపర పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

సం/- కమీషనరు, ఎమ్మిగనూరు పురపాలక సంఘము.

కాపు భవన్ నిర్మాణానికి సహకరించండి

ఎమ్మెల్యే గౌరు చరితకు కాపు సంఘం వినతి


గౌరు చరితకు వినతిపత్రం ఇస్తున్న కాపు సంఘం నాయకులు

కల్లూరు, ఆగస్టు 20: జిల్లాలో కాపు, బలిజ సామాజిక వర్గానికి ఉపయోగపడే కాపు భవన్ నిర్మాణానికి సహకరించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు చింతలపల్లి.రామకృష్ణ, కన్వీనర్ కోనేటి.చంద్రబాబు ఎమ్మెల్యే గౌరుచరితకు విన్నవించారు. మంగళవారం మాధవీనగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కాపు, బలిజ సంఘం జిల్లా నాయకులు గౌరుచరితను కలిసి వినతి పత్రం అందించారు. ఈమేరకు 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి జిల్లాలో కాపు, బలిజ సామాజిక వర్గానికి ఉపయోగపడే విధంగా బహుళ ప్రయోజనకర భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యేకు వివరించారు. అందులో భాగంగా కర్నూలు జిల్లా కేంద్రంలోని బి.క్యాంపు క్వార్టర్స్‌లో 50 సెంట్ల స్థలం కేటాయించి, రూ.5కోట్లు నిధులు విడుదల చేసి భవన నిర్మాణానికి అప్పటి మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన చేశారని తెలిపారు. ప్లింత్‌బీమ్ వరకు నిర్మాణం జరిగిన కాపు భవనం నిర్మాణం పూర్తి చేయించేలా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. బలిజభవన్ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కోనేటి వెంకటేశ్వర్లు, అంచ పెద్దస్వామి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

మాజీ జేడీ లక్ష్మీనారాయణ

కర్నూలు(ఎడ్యుకేషన్), ఆగస్టు 20: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ నాలుగు సంవత్స రాలు మెదడుకు పదును పెట్టి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉండాల్సిన మొదటి లక్షణం టెక్నాలజీని వాడుకోవడం కాదని, అది ఎలా వచ్చిందో దానిపై పరిశోధన చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కేఈ శ్రీనివాసమూర్తి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

యువ ఓటర్లు అభ్యర్థుల ప్రొఫైల్స్‌ను పరిశీలించాలి: యువ ఓటర్లు ఎన్నికల్లో పార్టీలకు బదులుగా అభ్యర్థుల ప్రొఫైల్స్‌ను పరిశీలించి ఓటు వేస్తే మంచి ఫలితాలు వస్తాయని మాజీ జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం జగన్నాథగట్టుపై ఉన్న ఐఐఐటీడీఎం ప్రాంగణంలో బీటెక్ విద్యార్థులకు ఇంట్రడక్షన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల కోసమే కాకుండా పరిశ్రమలు స్థాపించి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ గురుమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు నమోదును వినియోగించుకోవాలి: తహసీల్దార్

గూడూరు ఆగస్టు 20: 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులంతా ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. మంగళవారం గూడూరులోని వెలుగు కార్యాలయంలో బీఎల్‌వోలతో తహసీల్దార్ రామాంజనేయులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుంచి అక్టోబరు 18 వరకు బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్ళి ఓటరు నమోదు కార్యక్రమం చేపడతారన్నారు.

● **పంట నమోదు చేయించుకోవాలి:** మండలంలోని రైతులంతా పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. మంగళవారం గూడూరులో రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడారు.

సి.బెళగల్: 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులంతా ఓటరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విజయశ్రీ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో బీఎల్‌వోలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటరు జాబితా పేర్ల తప్పులు, అడ్రస్ మార్పిడి, మరణించిన వారి పేర్లు తొలగించాలని బీఎల్‌వోలకు ఆదేశించారు. ఈసమావేశంలో ఆదినారాయణ, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, ఎంఈవో ఆదాంబాషా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ రామాంజనేయులు

ఓటర్ల జాబితాలో తప్పులను సవరించండి


మాట్లాడుతున్న ఆర్డీవో శేషిరెడ్డి

కర్నూలు(రూరల్), ఆగస్టు 20: ఓటర్ల జాబితాలో తప్పు ఒప్పులను సవరించాలని కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి బీఎల్‌వోలను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ భవనంలో రూరల్ తహసీల్దార్ వెంకట రమేష్‌బాబుతో కలిసి ఆర్డీవో బబీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ఇంటింటికి తిరిగి ఓటరు జాబితాను పరిశీలించాలన్నారు. ఎవరైన మరణించి ఉంటే వారి పేరును తొలగించడం, కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారు వుంటే అలాంటి వారిని వెంటనే నమోదు చేయించాలని సూచించారు. ఈసమా వేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది పని తీరు మార్చుకోవాలి


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో

సి.బెళగల్, ఆగస్టు 20: సచివాలయ సిబ్బంది పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని ఎంపీడీవో రాముడు హెచ్చరించారు. మంగళవారం బ్రాహ్మణదొడ్డి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. 12 గంటలైనా సిబ్బంది సచివాలయానికి రావడంలేదని గ్రామస్థులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు.

ఈవోఆర్డీగా అనురాధ

కర్నూలు(రూరల్), ఆగస్టు20: కర్నూలు రూరల్ మండలం ఈవోఆర్డీగా కె.అనురాధ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఆమెను సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి 7న ఎన్నికల కమిషనర్ కడప జిల్లా మైలవరం మండలానికి బదిలీ చేశారు. ఆమె స్థానంలో మైలవరం ఈవోఆర్డీ రామచంద్రారెడ్డిని ఇక్కడకు కేటాయించారు. ఎన్నికలు ముగిసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అనురా ధను తిరిగి కర్నూలు రూరల్ మండలానికే బదిలీ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న రామచంద్రారెడ్డి మైలవరం మండలానికి బదిలీ అయ్యారు. అంతేకాకుండా కర్నూలు రూరల్ మండలం ఎంపీడీవో స్థానం ఖాళీగా ఉండటంతో ఇన్‌చార్జిగా అనురాధకు బాధ్యతలు అప్పగించారు. కాగా ఆమె ఈ ఏడాది డిసెంబరు చివర్లో పదవీరమణ పొందనున్నారు.

ఎస్ఐని కలిసిన టీడీపీ నాయకులు

కోడుమూరు(రూరల్), ఆగస్టు 20: మండలంలోని ప్యాలకుర్తి, వర్కూరు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు ఎస్ఐ శ్రీనివాసులును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బదిలీపై కోడుమూరు స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శ్రీనివాసులును నాయకులు శాలు వా, పూలమాలలతో సత్కరించారు. ఎస్ఐను కలిసిన వారిలో ప్యాలకుర్తి ఉగాది వెంకటేశ్వర్లు, రంగన్న, ఆరీఫ్, తులసీరెడ్డి, ఉస్మాన్ వర్కూరు చెన్నరాయుడు, అశోక్, ప్రతాప్, రాముడు, రామాంజనేయులు, శివ ఉన్నారు.

హామీలను అమలు చేయాలి: సీపీఎం

కల్లూరు, ఆగస్టు 20: ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పి.నిర్మల డిమాండ్ చేశారు. మంగళవారం కల్లూరు సూర్యనారాయణ భవన్‌లో సీపీఎం నగర కార్యదర్శి సీహెచ్ సాయిబాబా ఆధ్వక్షతన చేపట్టిన కర్నూలు న్యూసిటీ కమిటీ సమవేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. టి.రాముడు, ఆర్.నరసింహులు, కె.సుధాకరప్ప పాల్గొన్నారు.

చికిత్స కన్నా నివారణ ముఖ్యం

కోడుమూరు(రూరల్), ఆగస్టు 20: హెచ్ఐవీపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని, వ్యాధికి చికిత్స కన్నా నివారణ ముఖ్యమని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రతినిధి నాగరాజు అన్నారు. మండలంలోని అమడగుంట్ల జడ్పీ పాఠశాలలో హెచ్ఎం అనంతయ్య సహకారంతో సంస్థ ప్రతినిధులు మంగళవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఉపాధ్యాయులు మురళి, ఎల్లారెడ్డి, శ్రీనివాసులు, హబిబుల్లా పాల్గొన్నారు.

వాటర్ షెడ్ పనులను వినియోగించుకోండి


హుస్సేనాపురంలో అధికారులతో వాటర్ షెడ్ కమిటీ సభ్యులు

ఓర్వకల్లు, ఆగస్టు 20: వాటర్ షెడ్ పథకం కింద చేపట్టే పనులను రైతులు వినియోగించుకోవాలని ప్రాజెక్టు అధికారి శ్రీధర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని హుస్సేనాపురం గ్రామ పంచాయతీ కార్యాల యంలో గ్రామ సభ సర్పంచు చంద్ర గోవర్ధనమ్మ అధ్యక్షత జరిగింది. ఈ సభలో నూతన వాటర్‌షెడ్ చైర్మన్, ఉప చైర్మన్‌తోపాటు సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా చంద్ర పెద్దస్వామి, ఉప చైర్మన్‌గా కూరాకుల రాధ, సెక్రటరీగా పెండేకంటి కుమార్, సభ్యులుగా చదువుల షమీవుల్లా, నసిరాబి, వడ్డె సంధ్య, వెంకటరమణ, లోకేష్, సంజీవ, రామ గోవిందు, మద్దిలేటి, మోహన్, మహ్మద్‌వలిలను ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వాటర్‌షెడ్ పథకంలో నీటి కుంటలు, చెక్ డ్యామ్‌లు, రాతి కత్వల పనులు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్ర మంలో వాటర్‌షెడ్ అధికారులు అయూబ్, మహ్మద్, వలి, పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి, రైతులు శేఖరప్ప, కేవీ మధు, రాము, నాగరాజు పాల్గొన్నారు.

తాగు నీటి సౌకర్యం కల్పించాలి: సీపీఐ

కర్నూలు(న్యూసిటీ), ఆగస్టు 20: నగరంలోని 20వ వార్డు అంబేడ్కర్ నగర్‌లో కాలనీ వాసులకు తాగునీటి సౌకర్యం కల్పించాని సీపీఐ నగర కార్యదర్శి పి.రామక్రిష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కార్పొరేషన్ ఎదుట సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు అధ్యక్షతన ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కాలనీలో కరెంటు, రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం మేనేజర్ చిన్నరాముడుకు వినతిపత్రం అందజేశారు.

దోమ కాటుతో డెంగీ, మలేరియా వ్యాధులు

కర్నూలు(హాస్పిటల్), ఆగస్టు 20: దోమకాటుతో డెంగీ, మలేరియా వ్యాధులు వస్తాయని డీఎంహెచ్‌వో డా.ఎల్.భాస్కర్ అన్నారు. ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం నగరంలోని ఏ.క్యాంపు మాంటిస్సోరి హైస్కూల్‌లో విద్యార్థుల అవగాహన సదస్సులో డీఎంహెచ్‌వో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా మలేరియా అధికారి ఏ.నూకరాజు, అసిస్టెంట్ మలేరియా అధికారి చంద్రశేఖర్ రావు, బయాలజిస్టు వెంకటేశ్వర్లు, డెమో శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ కేఎస్‌వీ రాజశేఖర్, హెడ్‌మాస్టరు రమాజ్యోతి పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ యోజనను వినియోగించుకోండి

కల్లూరు, ఆగస్టు 20: ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని విద్యుత్ వినయోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి పిలుపునిచ్చారు. మంగళవారం బళ్లారి రోడ్ సెక్షన్ పరిధి మల్లారెడ్డి వెంచర్‌లో పీఎం సూర్య ఘర్ యోజన, విద్యుత్ ప్రమాదాలపై వినియోగదారులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కర్నూలు డివిజన్ విద్యుత్‌శాఖ ఈఈ శేషాద్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాయితీతో సోలార్ రూఫ్‌టాఫ్ నిర్మించుకునేలా వినియోగదారులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ నాగప్రసాద్, ఏఈ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

కర్నూలు, ఆగస్టు 20: నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆటోలు, మోటారు సైకిళ్లను చోరీ చేసిన కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సీఐ మధుసూదన్‌గౌడు, ఎస్ఐ మోహన్ కిషోర్ రెడ్డిలు నింది తుడు నాయకల్లు రమేష్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి రెండు ఆటోలు, ఒక మోటారు సైకిల్ సీజ్ చేశారు. ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన ఈయన కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు ఆటోలు, వన్‌టౌన్ పరిధిలో ఒక మోటా రు సైకిల్‌ను సీజ్ చేశారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 26 మందికి జరిమానా: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 26 మంది మందు బాబులకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున, మరొకరికి రూ.1,500 కోర్టు జరిమానా విధించింది. రెండు రోజుల క్రితం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో వీరు పట్టుబడ్డారు. వీరందరినీ మంగళవారం కోర్టులో హాజరు పరచగా కోర్టు ఈ జరిమానాలు విధించింది. వీరికి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ మన్సూరుద్దీన్ కౌన్సెలింగ్ ఇచ్చారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం

తిరుమల శ్రీవారి సేవలో మంత్రి టీజీ భరత్ కుటుంబ సభ్యులు


శ్రీవారి సన్నిధిలో మంత్రి టీజీ భరత్ కుటుంబ సభ్యులు

కర్నూలు(అర్బన్), ఆగస్టు 20: రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆహర్నిశలు కష్టపడతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మంగళవారం తిరుమల వెంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి కాలినడక వెళ్లి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఎన్నో ఇబ్బందుల్లో ఉందని కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో అవస రమన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం అడిగిన నిధులు, ఇతర సహకారం మొత్తం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని మంత్రి తెలిపారు. అమరా వతి రాజధాని అభివృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలన్నారు.

తిక్కారెడ్డి కుమార్తె వివాహానికి ఆహ్వానం

కర్నూలు(అర్బన్), ఆగస్టు 20: టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి తన కుమార్తె వివాహానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లను ఆహ్వానించారు. మంగళవారం విజయవాడలో కలిసి ఈనెల 28న జరిగే తన కుమార్తె ప్రభావతి వివాహ పత్రికలను అందజేశారు.


చంద్రబాబుకు వివాహ పత్రికను అందజేస్తున్న తిక్కారెడ్డి

లోకేశ్‌ను కలిసిన సోమిశెట్టి

కర్నూలు (అర్బన్), ఆగస్టు 20: రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి లోకేశ్‌ను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమిశెట్టి నవీన్ కలిశారు. తాజా రాజకీయ పరిస్థితిలు, జిల్లా రాజకీయాలపై లోకేష్ ఆరా తీశారు.


లోకేశ్‌తో సోమిశెట్టి వేంకటేశ్వర్లు

గెస్టు అధ్యాపకుల కోసం దరఖాస్తులు

కర్నూలు(ఎడ్యుకేషన్), ఆగస్టు 20: కేవీఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ సబ్జెక్టు బోధించుటకు గెస్టు లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.లాలెప్ప మంగళవారం తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 50 శాతం మార్కులు పొంది ఉండాలన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 23వ తేదీలోపు కళాశాలలో సమర్పించాలన్నారు. వివరాలకు 9491119606 నెంబరును సంప్రదించాలన్నా రు.

● కర్నూలు బీ.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథమాటిక్స్ జూనియర్ లెక్చరర్ పోస్టులు (2), ఫిజిక్స్ లెక్చరర్ పోస్టుకు గెస్టు ఫ్యాకల్టీ నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లీలా సౌజన్య మంగళవారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా గురువారం సాయంత్రం 4 గంటలలోపు కళాశాలలో సమర్పించాలని తెలిపారు. ఈ నెల 23న ఉదయం 10 గంటలకు మౌఖిక తరగతులు నిర్వహిస్తామన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు, గీతాంజలి, కళాంజలి నర్సింగ్ కళాశాలల విద్యార్థులు

కర్నూలు(కల్చరల్), ఆగస్టు 20: కోల్‌కతాలో వైద్యురాలిని అత్యాచారం, హత్య చేసిన సంఘటనలో నిందితులను వెంటనే పట్టుకొని ఉరి తీయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు, గీతాంజలి, కళాంజలి నర్సింగ్ కళాశాలల విద్యార్థులు డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి నగరంలోని మహాత్మా గాంధీ విగ్రవం వద్ద కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకుడు గోరంట్లప్ప, జిల్లా కన్వీనర్ నాగేంద్ర, నగర అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ మానవతా విలువలు నేర్పకపోవడం, సెల్‌ఫోన్ టెక్నాలజీ పెరగడం, ప్రభుత్వాలు శిక్షలు కఠినతరం చేయకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు, గీతాంజలి, కళాంజలి నర్సింగ్ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థినులు, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కెంగార మోహన్, ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు హుసేన్, డాక్టర్ వినోద్, అధ్యాపకురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో..

కర్నూలు(రాజ్‌విహార్ సర్కిల్): కోల్‌కతాలో ఈనెల 9న వైద్యురాలి అత్యాచారం, హత్యను తీవ్రంగా ఖండిస్తూ జనసైనికులు మంగళవారం రాత్రి రాజ్‌విహార్ కూడలి నుంచి కలెక్టరేట్ వరకు కొవ్వొత్తులు వెలిగించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు, డాక్టర్ కేజీ గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు దైవ సమానులని, అలాంటి వైద్యురాలిని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సారథి రాజీవ్ గాంధీ

కర్నూలు(అర్బన్), ఆగస్టు 20: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సారథి రాజీవ్ గాంధీ అని డీసీసీ అధ్యక్షుడు కె బాబు రావు అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ కంప్యూటర్, కమ్యూనికేషన్ల రంగంలో ఆధునిక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో కొత్త పుంతలు తొక్కిన భారత్ ఇవాళ ఈ ఫలితాల వల్లే అన్ని రంగాల్లో ప్రపంచ దేశాల్లో ముందున్నదని అన్నారు. రక్షణ, విమాన, వాణిజ్య రంగాల్లో అభివృద్ధి చెందడానికి కారణం రాజీవ్ గాంధీయేనన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, మాజీ ఎమ్మెల్యే పరిగేల మురళీకృష్ణ, పీసీసీ అధికార ప్రతినిధి దామోదరం రాధాకృష్ణ, అనంతరత్నం మాదిగ, బీ. బ్రతుకన్న, ప్రమీల, రియాజుద్దీన్, బజారన్న, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణదొడ్డి చెరువుకు సాగునీరు

సి.బెళగల్, ఆగస్టు 20: మండలంలోని బ్రాహ్మణదొడ్డి చెరువుకు వారం రోజుల నుంచి సాగునీరు విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో బ్రాహ్మణదొడ్డి చెరువుకు సెప్టెంబరులో సాగునీరు విడుదల చేసేవారని, ఈ సంవత్సరం ఆగస్టు రెండవ వారంలో సాగు నీరు విడుదల చేయడంతో వరినారు పోసుకుంటున్నామని అన్నారు.

అలరించిన నృత్య కళాకారులు

కర్నూలు(కల్చరల్), ఆగస్టు 20: కర్నూలులోని టీజీవీ ఫైన్ ఆర్ట్స్ నృత్య కళాకారులు భారత పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉన్న బీఎస్ఎఫ్ జవాన్లను తమ నృత్య ప్రదర్శనలతో అలరించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఈ కళాకారులు రాజస్థాన్ రాష్ట్ర శివారులో, పాకిస్థాన్ సరిహద్దులో కాపలా కాస్తున్న బీఎస్ఎఫ్ 76 బెటాలియన్‌లో తమ శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనలు జవాన్లను ఎంతో ఆకట్టుకున్నాయి. నిత్యం దేశానికి కాపలా కాస్తున్న జవాన్లకు ఆహ్లాదం కలిగించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు టీజీవీ ఫైన్ ఆర్ట్స్ నృత్య శిక్షకుడు కేవీ భార్గవకుమార్ తెలిపారు.

ఆదోని

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం



మార్లమడికి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వేదవతి



లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే



నడిచి వెళ్తున్న ఉద్యోగులు, ప్రయాణికులు

కేవీకేలో కిసాన్ మేళా

ఎమ్మిగనూరు, ఆగస్టు 20: బనవాసి కేవీకేలో మంగళవారం కో-ఆర్డినేటర్ డా. రాఘవేంద్ర చౌదరి ఆధ్వర్యంలో కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త డా. సుజాత, డా. శివరామకృష్ణ మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంటల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. అలాగే రైతులు పంటల సాగులో తలెత్తుతున్న పలు సమస్యలను నివృత్తి చేశారు. అనంతరం ధనుకా, మహేంద్ర సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను రైతులు పరిశీలించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మౌనిక, నిరంజన్‌రెడ్డి, శ్రీచందన, రైతులుపాల్గొన్నారు.

మారెమ్మవ్వకు బోనాలు

దేవనకొండ, ఆగస్టు 20 : మండలంలోని గద్దెరాళ్ల మారెమ్మవ్వ దేవాలయంలో శ్రావణమాసంలో మూడో వారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం గద్దెరాళ్ల మారెమ్మవ్వకు పల్లెదొడ్డి గ్రామస్తులు బోనాలతో నైవేద్యం (చల్ల) సమర్పించారు. పల్లెదొడ్డి గ్రామస్తులకు తమ ఆడపడుచైన మారెమ్మవ్వకు ప్రతి ఇంటి నుంచి చల్ల (పెరుగన్నం నైవేద్యం) బోనం సమర్పించారు. ఆలయ ఈవో చంద్రశేకర్‌రెడ్డి, సిబ్బంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో వస్తున్న మహిళలు

ఘనంగా సాంబశివారెడ్డి జన్మదిన వేడుకలు

పత్తికొండ, ఆగస్టు20: టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి పుట్టిన రోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానిక కార్యాలయం కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు శుభాకాంక్షలు తెలిపారు.



డిగ్రీ కళాశాలకు బస్సు నడపాలి

ఎమ్మిగనూరు, ఆగస్టు 20: పట్టణ శివారులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బస్సుసౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం పీడీఎస్‌యూ విద్యార్థులు బస్టాండ్ దగ్గర ఆందోళన నిర్వహించారు. సంఘం నాయకులు వీర ప్రతాప్ మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థులు బస్సు పాసు కట్టిన బస్సును నడపకపోవటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన సమయానికి బస్సులేకపోవటం వల్ల ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, దస్తగిరి పాల్గొన్నారు.

భారీ వర్షం

తుగ్గలి, ఆగస్టు 20: మండలంలోని జొన్నగిరి, జి.ఎర్రగుడి తదితర గ్రామాల్లో భారీ వర్షానికి పంటలు నీటమునిగాయి. అలాగే ఎర్రగుడిలో నల్లమ్మ అనే వృద్ధురాలి ఇల్లు కూలిపోయింది.

ఆదోని, ఆగస్టు 20: ఆదోని మండలంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గర్జివంక గర్జించింది. దీంతో ఆదోని-హొళగుంద రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

ఆదోని టౌన్, ఆగస్టు 20: వర్షాకాలంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక. దృష్టిని పెట్టాలని ఎమ్మెల్యే డా. పార్థసారథి మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డిను ఆదేశించారు. మంగళవారం ఆయన అధికారులతో కలిసి కార్వాన్ పేట, భార్ పేటలలోని కాలువలలో జరుగుతున్న పూడిక తొలగింపు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ప్రజలు కూడా చెత్తను పెద్ద కాలువలలో పడేయకుండా అధికారులకు సహకరించాలని కోరారు. అసిస్టెంట్ కమిషనర్ డా అనుపమ్మ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ హరనాథ్, నాయకులు నాగరాజ్ గౌడ్, ఉపేంద్ర కుమార్ పాల్గొన్నారు.

హొళగుంద: హొళగుందలో సోమవారం అర్ధరాత్రి రాత్రి భారీ వర్షం కురిసింది. చిన్నహ్యాట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీపై తెల్లవారుజామున వేప చెట్టు, విద్యుత్ స్తంభం ఒరిగి పడినట్లు స్థానికులు తెలిపారు. అలాగే మరల్లమడికి వద్ద ప్రవహిస్తున్న వేదవతి నదికి వరద నీరు భారీగా చేరుతుందడంతో నిండు కుండలా వేదవతి నది ప్రవహిస్తోందని గ్రామస్థులు మంగళవారం తెలిపారు.

మద్దికెర: మద్దికెర మండలంలో గత ఐదేళ్ల నుంచి ఏనాడూ కురవని భారీ వర్షం కురవడంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మండలంలోని మద్దికెర, పెరవలి, మదనంతపురం, బొమ్మనపల్లి, కొత్తపల్లి గ్రామాల్లోకి వర్షం నీరు చేరడమే కాకుండా, బొమ్మనపల్లికి, కొత్తపల్లికి రాకపోకలు నిలిచిపోయాయి.

రాకపోకలు బంద్

దేవనకొండ, ఆగస్టు 20 : హంద్రీ ఉధృతి మంగళవారం రాత్రి కూడా తగ్గకపోవడంతో తెర్నేకల్ వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షానికి హంద్రీ పోటెత్తింది. ఎమ్మిగనూరు, తెర్నేకల్ వెళ్లే వావానాలను రెవెన్యూ, పోలీసు అధికారులు నిలిపివేశారు



తుగ్గలి: వర్షానికి ఎర్రగుడిలో పడిపోయిన ఇల్లు

రైతులకు పరిహారం ఇవ్వాలి

ఆస్పరి, ఆగస్టు 20: మండలంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రైతులు వేసిన పంటలు నీట మునిగి నష్టపోయారని సీపీఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, రైతు సంఘం మండల కార్యదర్శి ఉరుకుందప్ప అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ హంద్రీనీవా కాలువలు పుప్పాలదొడ్డి వాగు మండలంలోని వంకలు వాగులు వాననీళ్లు ఎక్కి పారడంతో పొలాల్లోకి నీళ్లు రావడంతో పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, పుప్పాల దొడ్డి, కైరుప్పల, బిలేకల్, ముత్తుకూరు, ఆస్పరి తదితర గ్రామాలలో రైతులు వేసిన పత్తి, వేరుశనగ, కంది, తదితర ప్రధాన పంటలు అన్నీ కూడా వర్షానికి కొట్టుకోవడం జరిగిందన్నారు. అనంతరం తహసీల్దార్ శివశంకర్ నాయక్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు హనుమంత్, సీపీఐ నాయకులు రంగన్న, ఈశ్వర్, గోపాల్ పాల్గొన్నారు.

కోసిగి: కోసిగిలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి బుగేని చెరువు సమీపంలో చింతకుంట, పల్లెపాడు గ్రామాల ప్రధాన రోడ్డుపై నీరు నిల్వ చేరింది. కోసిగిలోని మౌంట్‌కార్నెల్ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థుల బస్సు నీటి మధ్యలో ఇరుక్కుపోయింది. గత వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ మండల స్థాయి నాయకులు చేసిన ఘన కార్యానికి నేడు కోసిగి ప్రజలతో పాటు చింతకుంట, పల్లెపాడు రెండు గ్రామాల ప్రజలకు ప్రాణగండంగా తయారైంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికల ముందు వైసీపీ నాయకులు కోసిగిలో ఉన్న బుగేనీ చెరువును తాగునీటి సమ్మర్ స్టోరేజీ ట్యాంకుగా తమకు తాము పేర్లు పెట్టుకుని ఇష్టమొచ్చిన రీతిలో బుగేని చెరువు చుట్టూ మట్టికట్టలు అడ్డు వేసి వర్షం నీరు ఎటు వెళ్లకుండా అడ్డుకట్ట వేశారు. దీంతో వర్షపునీరు రోడ్డుపైకి చేరింది.

ఎమ్మిగనూరు పురపాలక సంఘం

హెచ్చరిక

ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు తెలియజేయడం ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరచిన స్థలము/ ప్లాట్లు ఎటువంటి అనుమతులు లేకుండా ఎమ్మిగనూరు పురపాలక సంఘం పరిధిలో అనధికారముగా లే-అవుట్లు వేసియున్నారు.

క్ర. సం.	అనధికార లేఔట్ పేరు/	విస్తీర్ణము (ఎకరాలు)	సర్వే నెంబరు	గ్రామము	మండలం
1	ఫిల్టర్ బెడ్	2.48	272	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
2	కలుగోట్ల రోడ్డు	0.19	103B1E	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
3	శిల్ప హాస్పిటల్	1.51	259	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
4	-	9.28	602	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
5	జవేద్, ఆంజనేయులు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు ఎదురుగా, మంత్రాలయము రోడ్డు	0.5	413B	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
6	UK రాజశేఖర్	0.55	394-a2B, 395-a2A	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
7	K.అబ్దుల్ రహిమాన్	1.15	123/A	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
8	చిన్న ఈరమ్మ & అన్వర్	1.9	168/A	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
9	V సరోజమ్మ	2	169/B	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
10	శ్రీధర్ రెడ్డి	2	122	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
11	రహీమ్ సేటు	6	169,172, 173,174,175	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
12	వాసు బాబు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు	3	493,494	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
13	ఉప్పర కాలనీ ప్రక్కన	3.33	532	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
14	ఉప్పర కాలనీ వెనుక	3	533	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
15	-	1	103	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
16	-	4.53	178	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
17	-	1	179	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
18	-	3.7	168	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
19	-	0.96	176	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
20	-	1.36	172	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
21	-	1.16	173	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
22	-	0.31	174	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
23	-	0.27	175	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
24	-	3.72	157	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
25	-	1.91	177	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
26	-	5	115	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
27	-	2	119	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
28	-	5.34	117	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
29	-	5.8	118	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
30	-	4.63	182	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
31	-	1.5	116	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు
32	-	1	125	ఎమ్మిగనూరు	ఎమ్మిగనూరు

కావున పైన తెలియపరచిన లే-అవుట్ల నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధము మరియు ఈ ప్లాట్లకు అమ్మకము, కొనుగోలుకు వీలులేకుండా రిజిస్ట్రేషన్లు జరగకుండా నిషేధించబడతాయి మరియు ఎటువంటి భవననిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు. మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజి సదుపాయాలు కల్పించబడవు. దీనిని గమనించవలసినదిగా విజ్ఞప్తి.

గమనిక : అనధికారముగా లే-అవుట్ వేసి మరియు అమ్మకాలు చేయుచున్న స్థల యజమానులు లేదా డెవలపర పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

సం/- కమీషనరు, ఎమ్మిగనూరు పురపాలక సంఘము.

సమస్యలను పరిష్కరించరా?

తుగ్గలి, ఆగస్టు 20: గ్రామాల్లో సమస్యలు ఉన్నా పరిష్కరించరా అని ఈవోఆర్‌డీపై ఎంపీపీ ఎర్రనాగప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎర్రనాగప్ప అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వీధిలైట్లు వెలుగడం లేదని, మురుగు కాల్వలను శుభ్రం చేయడం లేదని ప్రజాప్రతినిధులు అన్నారు. పెండేకల్ ఆర్‌ఎస్‌లో హెల్త్ సెంటర్‌ను పునఃప్రారంభించాలని సీపీఐ నాయకులు వినతి పత్రం అందజేశారు .ఈ సమావేశంలో ఎంపీడీవో సావిత్రి, ఇన్‌చార్జి తహసీల్దార్ నాగరాజు, ఎంపీటీసీలు, సర్పంచులు ఏపీవో రామకృష్ణ యాదవ్, ఎంఈవో రమా వెంకటేశ్‌గౌడు పాల్గొన్నారు.

వాకిటి శ్రీనివాసులు కుటుంబాన్ని ఆదుకుంటాం

- ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

పత్తికొండ, ఆగస్టు 20: టీడీపీ నాయకుడు వాకిటి శ్రీనివాసులును చంపిన వారికి శిక్షపడే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. మంగళవారం వాకిటి శ్రీనివాసులు బంధువులతో పాటు వందలమంది గ్రామస్థులు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబును కలిసేందుకు వచ్చారు. వాకిటిశ్రీనివాసులు నిజాయితీగల నాయకుడిగా గ్రామానికి సేవలు అందించాడని, ఆయన హత్యతో ఆకుటుంబం వీధినపడిందని ఆకుటుంబాన్ని ఆదుకోవాలంటూ గ్రామస్థులు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ వాకిటిశ్రీనివాసులు టీడీపీ కుటుంబసభ్యుడని ఆయన కుటుంబానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. పిల్లల చదువు బాధ్యతతో పాటు ఆయన కుటుంబం నివసిస్తున్న పాత ఇంటిస్థానంలో కొత్తఇంటిని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, తుగ్గలినాగేంద్ర, ఆలంకొండనబి, బలరాంగౌడ్ తదితరులు ఉన్నారు.

అదోనిని అభివృద్ధి చేయండి

ఆదోని, ఆగస్టు 20: పశ్చిమ ప్రాంతమైన ఆదోని అన్ని రంగాల్లో వెనకబడిందని, ఆదోని నెల్లూరు అభివృద్ధికి కృషి చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కోరారు. బుధవారం ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి ఆదోని సమస్యలపై చర్చించారు. నియోజకవర్గంలో తాగు, సాగు నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విన్నవించారు. వెనకబడిన ఆదోని డివిజన్ ప్రాంతాన్ని కచ్చితంగా అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచిన్నట్లు తెలిపారన్నారు.



చంద్రబాబునాయుడుతో ఉమాపతినాయుడు

శ్రీశైలం దేవస్థాన చైర్మన్ పదవిని శివరాజ్‌కు ఇవ్వాలి

ఆలూరు రూరల్, ఆగస్టు 20: శ్రీశైలం దేవస్థాన చైర్మన్ పదవిని టీడీపీ రాష్ట్ర వీరశైవ లింగాయత్ సాధికారత కమిటీ కన్వీనర్ శివరాజ్‌కు ఇవ్వాలని వీరశైవ లింగాయత్ తాలూకా అధ్యక్షులు రామదుర్గం కుమార్ గౌడ్, భీమన్న గౌడు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ శ్రీశైలంలో ప్రవేశ ద్వారం వద్ద బసవ భవనం నిర్మాణం చేపట్టాలన్నారు. టీడీపీ-జనసేన పార్టీలు వీరశైవ లింగాయత్‌లను ఓబీసీ జాబితాలలో చేర్చాలని నిర్ణయం తీసుకోవడం హర్షం వ్యక్తం చేశారు. శ్రీశైలం దేవస్థాన చైర్మన్ పదవిని వీరశైవ లింగాయత్ శివరాజ్‌కు కేటాయించాలని త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి వినతిపత్రం అందజేస్తామని చెప్పారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టండి

ఆదోని, ఆగస్టు 20: స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత సమీక్షలు జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల గురించి ఆరా తీశారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలో రోడ్లపై ఉన్న గుంతలను యుద్ధ ప్రాతిపదన పూడ్చాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు ఆదేశించారు. ఆదోని పట్టణంలో పార్కింగ్ సమస్య ఎక్కువ ఉన్నందువలన వాటిపై ప్రత్యేకమైన దృష్టిసారించాలన్నారు. రోడ్డు ఇరువైపులా తోపుడుబండ్లు విక్రయాలు జరిపేవారు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ స్థలాలలో ఎక్కడైనా కట్టడాలు జరిగితే వాటిని గుర్తించి విచారణ చేసి తొలగించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, ఆర్‌టీవో నాగేంద్ర, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిశిర దీప్తి, ఆర్‌టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫి క్, డీఎల్‌పీవో కార్యాలయపు పరిపాలన అధికారి వీరభద్రప్ప, పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మహా ర్యాలీ

ఆదోని (అగ్రికల్చర్), ఆగస్టు 20: ఎస్సీ వర్గీకరణకు ఆయా రాష్ట్రాల జనాభా దామాషా ప్రకారం క్రిమిలేయర్ పద్ధతిలో వర్గీకరణ చేసుకోవచ్చన్న సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా మంగళవారం ఆదోని పట్టణంలో వర్గీకరణ వ్యతిరేక జేఏసీ అధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. శ్రీనివాస భవన్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి మున్సిపల్ మెయిన్ రోడ్ మీదుగా భీమా సర్కిల్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు మహా ర్యాలీ నిర్వహించారు. ఆదోని డివిజన్ నుంచి భారీగా మాల సామాజిక వర్గానికి చెందిన ప్రజలు తరలివచ్చారు. సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తామంటూ నినాదాలు చేశారు. జేఏసీ నాయకులు లక్ష్మీనారాయణ, కల్లుబోతుల రంగన్న, కుంకనూరు వీరేష్, సీఆర్ స్వామి, ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజకీయ స్వాలంబన కోసమే చేపడుతున్నారని, అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టడం సరైన పద్ధతి కాదని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోళ్ల ఆంజనేయులు, చంద్ర, లింగప్ప, బాలాజీ, మధుబాబు, కేశవ్ మాస్టర్, శ్రీనివాసులు, సాయిరాం, వీరేష్ ఎల్లప్ప పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న మాలలు

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎమ్మిగనూరు, ఆగస్టు 20: బ్రాహ్మణ కార్పొరేషన్ స్థాపించి నేటికి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఎమ్మిగనూరులో మంగళవారం బ్రాహ్మణ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి నాయకులు కరణం గురురాఘవేంద్ర, హనుమంతరావుల, ప్రసాదు క్షీరాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 2014లో బ్రాహ్మణులను గుర్తించి వారి సంక్షేమం కోసం బ్రాహ్మణ కార్పొరేషన్ స్థాపించారన్నారు. బాహ్మణుల కార్పొరేషన్‌కు అసెంబ్లీలో బడ్జెట్ కేటాయించారన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.



చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బ్రాహ్మణసంఘం నాయకులు



వివక్షకు వ్యతిరేకంగా దళితులు పోరాడాలి

ఆలూరు, ఆగస్టు 20: దళితులపై దాడులు, వివక్షపై ఉద్యమించాలని జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం నూతనంగా ఎన్నికైన ఆలూరు తాలూక నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రామాంజినేయులును ఆమె సన్మానించారు. గ్రామ స్థాయిలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేసి దళితులకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు తాలూకా ప్రధాన కార్యదర్శి సుమాల చార్లెస్, టౌన్ అధ్యక్షుడు ప్రసన్న కుమార్, ఆలూరు తాలూకా ఉపాధ్యక్షులుగా బీ.నర్సప్ప, యూత్ అధ్యక్షులుగా రవితేజ, విజయ్, ఈరన్న మహేంద్ర, పదీప్, రంజిత్ దేవరాజు, సుంకన్న, అజిత్, రామదాసు, అంతోని, దేవరాజు, జయపాల్, అంజి, నాగరాజు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

మంత్రాలయం, ఆగస్టు 20: రచ్చుమర్రి మోడల్ పాఠశాలలో 10 తరగతి విద్యార్థిని పార్వతి ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డీఈఓ శ్యామ్యూల్‌కు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, సహాయ కార్యదర్శులు శ్రీరాములుగౌడ్, ధామస్‌లు ఫిర్యాదు చేశారు. మంగళవారం రాత్రి చిలకలడోణ కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆర్యవీఎఫ్ నాయకులు మోహన్, ఖాజలు కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. మృతికి గల కారణాలు చెప్పాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

శ్రీరాముని విగ్రహ ప్రారంభోత్సవం

మంత్రాలయం, ఆగస్టు 20: మంత్రాలయం నాలుగు రోడ్ల కూడలిలో స్వర్ణ గోపురంతో ఆధునికీరించిన శ్రీరాముని విగ్రహాన్ని పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు మంగళవారం రాత్రి ఆవిష్కరించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి పూజలు చేశారు. కార్యక్రమంలో విద్వాన్ రాజాఎస్ గిరిరాజాచార్, ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేశ్‌జోషి, విచారణకర్త శ్రీనివాస్ ఖస్లే, శ్రీపతాచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి, సీఐ రామాంజులు ఎస్ఐ గోపినాథ్ పాల్గొన్నారు.



రాఘవేంద్ర సర్కిల్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న పీఠాధిపతి